ప్రజాశక్తి
గురువారం 9 అక్టోబర్ 2025 5 అనంతపురం





ఐద్వా చైతన్య సాంస్కృతిక జాతాను ప్రారంభిస్తున్న డా॥పల్లవి

నేటి నుంచి ఐద్వా చైతన్య సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రచార జాతాను ప్రారంభించిన డా॥పల్లవి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నుంచి కళా చైతన్య సాంస్కృతిక ప్రదర్శనలు అనంతపురంలో జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రచార జాతాను బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆర్ట్స్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ పల్లవి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా అధ్యక్షురాలు శ్యామల, జిల్లా కార్యదర్శి చంద్రిక మాట్లాడుతూ ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 13, 14, 15వ తేదీల్లో అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కృష్ణ కళామందిరిలో మహిళల సమస్యలపై వివిధ రూపాల్లో ఉన్న ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి డాక్టర్ బి.అరుణ, డాక్టర్ ఎం.ప్రగతి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌కు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు రామాంజినమ్మ, నగర కార్యదర్శి అశ్విని, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరి, ఓతురు పరమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై

దాడిని ఖండిద్దాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడి రాజ్యాంగపై జరిగిన దాడిగా భావించి ప్రజలందరూ దీనిని ఖండించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మతోన్మాదుల దాడికి నిరసనగా బుధవారం గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై మతోన్మాద అడ్వకేట్ కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతోందన్నారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటి వరకు ధ్వంసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మం పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు న్యాయమూర్తిపైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానం అన్నారు. ఇదే సనాతన ధర్మం అని ప్రధానమంత్రి భావిస్తున్నారా.? లేదా అన్నదానిపై మోడీ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ ఈ దాడిని దీన్ని బలపరుస్తారా.? వ్యతిరేకిస్తారా.? అన్నది కూడా చెప్పాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్, వి.రామిరెడ్డి, కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, సావిత్రి, కృష్ణమూర్తి, బి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు పరమేష్, ఆర్.వినాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి ఇలాఖాలో ఆయకట్టుకు అనుమతులు

హంద్రీనీవాపై రెండు లిఫ్ట్‌లు
మిడ్‌పెన్నార్ మరమ్మతులకు నిధులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఆర్థిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకానికి అనుమతులిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలలో జరిగిన మంత్రివర్గ సమావేశంలోనే వీటికి ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించి ఇప్పుడు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆయకట్టుకు అనుమతులు

ఉరవకొండ నియోజకవర్గంలోని ఆమిద్యాల లిఫ్ట్‌కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హంద్రీనీవా ప్రధాన కాలువ 203 కిలోమీటరు వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా 109 క్యూసెక్కుల నీటిని ఆమిద్యాల, రాకెట్ల, పెద్దకౌకుంట్ల గ్రామాల పరిధిలోని ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని అందించే లక్ష్యంతో దీనికి అనుమతులిచ్చారు. అదే విధంగా హంద్రీనీవా రెండవ దశలో 52ఎ



ఆయకట్టును స్థిరీకరించాలని అందులో పేర్కొన్నారు. దీని కోసం రూ.72.30 కోట్లు కేటాయించారు. ఇక వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్టు వద్ద నుంచి కూడా మరో ఎత్తిపోతల పథకానికి అనుతులిచ్చారు. వజ్రకరూరు, ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లోని 107 కిలోమీటరు వద్ద నుంచి వంద క్యూసెక్కుల నీటిని ఎత్తిపోతల ద్వారా నీటిని అందించేందుకు అనుమతిలిచ్చారు. దీనికి రూ.55.60 కోట్లు కేటాయించారు. దీని ద్వారా పది వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం.

మిడ్‌పెన్నార్‌కు మరమ్మతులు

మిడ్‌పెన్నార్ డ్యామ్ మరమ్మతులకు ఐదు కోట్లు మంజూరు చేశారు. రబ్బరు సీళ్ల మార్పుతోపాటు, వాక్‌వే బ్రిడ్జి, క్రస్టగేట్ల మరమ్మతులు, కంట్రోల్‌ప్యానల్ మరమ్మతులతోపాటు, డ్యామ్ పరిసరాల్లో సుందీకరణకు రూ.5.20 కోట్లు కేటాయిస్తూ ఉత్వర్వులిచ్చారు.

భూసార పరీక్షలతో ఉపయోగం : ఆత్మ పీడీ

ప్రజాశక్తి -అనంతపురం

పంటల సాగుకు భూసార పరీక్షలు ప్రధానమని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మలత పేర్కొన్నారు. బుధవారం స్థానిక భూసారా పరీక్ష కేంద్రంలో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా 7 నుంచి 9వ తరగతి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగ్గఆ ఆమె



భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాట్లాడుతూ పంటలు సాగు చేసే నేల స్వభావం, భూసార పరీక్షలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి మట్టి నమూనాలు సేకరించిన తర్వాత సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్ అప్లోడ్ ఎలా చేయాలన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భూసారా పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి శేఖర్ రెడ్డి, కురుగుంట రెసిడెన్సీయల్ స్కూల్ ప్రిన్సిపాల్ నివేదిత, ఏఈవో భాగ్యశ్రీ, విహెచ్ఎ లోకేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం

అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొస్తున్న ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. బుధవారం ఉరవకొండలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, నాయకుల నుంచి మంత్రి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అన్నారు.



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి కేశవ్

సూపర్ మార్కెట్ తనిఖీ

ఉరవకొండ పట్టణం గుంతకల్ రోడ్‌లో ఉన్న శ్రీ శిరిడి సాయి సూపర్ మార్కెట్‌లో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భాగంగా సూపర్ మార్కెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొనుగోలుదారులతో మాట్లాడి జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గయా లేదా అని మంత్రి ఆరా తీశారు. సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరుతో భారతదేశంలో మొదటిసారి ధరలు తగ్గించామని మంత్రి కేశవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి పాల్గొన్నారు.

'నారాయణ' ఫీజుల వేధింపులను ఆపండి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఫీజుల పేరుతో వేధింపులకు గురి చేస్తున్న నారాయణ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల గిరి, ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం అనంతపురం నగర శివారులోని వడియంపేట బాలికల క్యాంపస్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా గడవకముందే దాదాపు 80 శాతం ఫీజు కడితేనే అనుమతిస్తామని నారాయణ విద్యా సంస్థలు తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ దాదాపు 80 శాతం అంటే 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు మూడు నెలలు గడవకముందే చెల్లించాలని హుకుం జారీ చేయడం సరికాదన్నారు. దసరా సెలవులు ముగించుకుని వచ్చిన విద్యార్థులు తప్పనిసరిగా 80 శాతం ఫీజు చెల్లించాల్సిందే అంటూ నారాయణ విద్యాసంస్థలు ఒత్తిడికి గురి చేస్తున్నాయని చెప్పారు. నారాయణ బాలికల క్యాంపస్‌లో డబ్బులు కడితేనే పాఠశాలలోకి



నారాయణ పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రావాలని, లేకుంటే అనుమతి లేదంటూ యాజమాన్యం చెబుతోదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. జిల్లాలో వర్షాలు లేక పంటలు పండక రైతులు, పేదలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇలాంటి సమయంలో ఫీజుల వేధింపులు సరికాదన్నారు. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలు బలవంతపు వసూళ్లకు పాల్పడుతు న్నాయని విమర్శించారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఒ కనీసం స్పందించ కపోవడం విచారకరం అన్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు ఫీజుల ఒత్తిడిపై నారాయణ విద్యాలయాల్లో తనిఖీలు చేసి నియంత్రించే చర్యలు తీసుకోవాలని, లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు భీమేష్, నగర్ కమిటీ సభ్యులు సాయి కృష్ణ, శేషు, జయ, పరమేష్, శశి, ఓము, షెక్షావలి, అశోక్ పాల్గొన్నారు.

90శాతం సబ్సిడీతో పప్పుశనగ ఇవ్వాలి
ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో 90 శాతం సబ్సిడీతో రైతులకు పప్పుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎపి రైతుసంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2025 రబీలో పప్పు శనగ 25 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. పప్పు శనగ బయట మార్కెట్లో రూ.5800 నుండి రూ.6000 వరకు ఉందన్నారు. ప్రభుత్వం రూ.7800 ధర నిర్ణయించి 25శాతం సబ్సిడీ ఇస్తామనడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అవుతుందన్నారు. పంటలు చేతికందక తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతులు పంటలుసాగు చేయాలంటే 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వాలన్నారు. రబీ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులు పప్పుశనగ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే 90 శాతం సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం ప్రకటించి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, మధు, విరుపాక్షి, సహాయ కార్యదర్శులు బిహెచ్.రాయుడు, రాజారామిరెడ్డి దస్తగిరి పాల్గొన్నారు.

శ్రీచైతన్య మండల సమైక్య కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

శ్రీచైతన్య మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. డిపిఎం సత్యనారాయణ, బ్యాంక్ లింకేజీ ఎపిఎం సుభద్రమ్మ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలుగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మంగమ్మను ఎన్నుకున్నారు. వీరు సంవత్సరం పాటు చైతన్య మండల సమైక్యకు నాయకత్వం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సల్మాన్, ఎంపిపి సునీత, సర్పంచి పార్వతి, ఏపీఎం అనితా దేవి, సీసీలు ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, పుల్లారెడ్డి అన్నపూర్ణమ్మ, ఇందిరమ్మ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం సభ్యులు

అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వైసిపి నాయకుడు మడకశిర చంద్రమోహన్ జయంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు బుక్కరాయసముద్రం పంచాయతీ కార్మికులకు, ప్రభుత్వాసుపత్రి వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పార్వతి, నితిన్ సాయి, తరుణ్ కుమార్, హేమేంద్ర కుమార్, హరీష్, సాయి, దండువారిపల్లి సిపిఐ తలారి నారాయణస్వామి, కడ్డీల వెంకటేష్, రాము, బండారు రామాంజనేయులు, వెంకట రాముడు, మోడీ, వెంకటేష్, పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రయివేటు బస్సులు
ట్రాఫిక్‌కు ఇబ్బందులు

ప్రజాశక్తి-కణేకల్లు

కణేకల్లు ప్రధాన రోడ్డుపై ఎస్ఆర్‌జె బస్సులు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, వాహనదారులు పనుల నిమిత్తం కణేకల్లు పట్టణానికి విచ్చేస్తుంటారు. వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో పట్టణ ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. ప్రధాన రోడ్డు మధ్యలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దానికి ఇరువైపులా రోడ్డు ఉంది. ఈ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ వైపు రోడ్డులో ఎస్ఆర్‌జె ప్రయివేటు బస్సులను ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిలుపుతూనే ఉంటారు. బళ్లారి ప్రాంతానికి వెళ్లే బస్సులు కావడంతో అక్కడే నిలిపి ఉంచుతున్నారు. ఉన్న చిన్నపాటి రోడ్డులో బస్సులు నిత్యం నిలిపి ఉంచడంతో మిగితా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పలుమార్లు ఈ ప్రాంతంలో వాహనదారులు కింద పడి గాయాలైన సంఘటనలూ ఉన్నాయి. చిక్కన్నేశ్వర సినిమా థియేటర్ వైపు రోడ్డు మాత్రమే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు, బస్సులు, లారీలు, టిప్పర్లు తదితర అన్ని వాహనాలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదైనా ఒక వాహనం ప్రధాన రోడ్డుపై నిలిపడం ద్వారా ట్రాఫిక్ సమస్య ఏర్పడితే పోలీసులు వెంటనే స్పందిస్తారు. అలాంటి కణేకల్లు ప్రధాన రహదారిపై ప్రతిరోజూ ప్రయివేటు బస్సులను నిలుపుతున్నా పోలీసులు దీనిపై ఎందుకు స్పందించడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఎస్ఆర్‌జె బస్సులు మరొక స్థలంలో నిలిపి ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుపై నిలిపిన ఎస్ఆర్‌జె ప్రయివేటు బస్సు

ఆంజనేయులుకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రికార్డు అసిస్టెంట్ ఆంజనేయులు సేవలు మరవలేనివని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య తెలిపారు. బుధవారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొంది శ్రీసత్యసాయి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను అనంత డిఐపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్వో సూర్యనారాయణరెడ్డి, ఏపీఆర్వో ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ బాషా, సుహాసిని, కమల్, కాసిం రాజారావు, తాజుద్దీన్, నజీర్, రామాంజనేయులు పాల్గొన్నారు.



ఆంజనేయులను సన్మానిస్తున్న బాలకొండయ్య, సిబ్బంది

ఆర్డీటీని కాపాడుకుందాం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ను పునరుద్ధరించాలని కోరుతూ అక్టోబర్ 8 నుంచి 15వ తేదీ వరకు చేపట్టిన సమరభేరిని జయప్రదం చేయాలని రైతు, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. సమరభేరి పోస్టర్లను బుధవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు విద్య, వైద్యంతో పాటు వివిధ రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ను పునరుద్ధరించకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట కొండ, డి.శ్రీనివాసులు, చిన్న ఆంజనేయులు, మనోహర్, అంకె పెద్దన్న, ఓబుళపతి జూటూరు నాగరాజు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతుసంఘాల నాయకులు

ఉద్యానవన పంటల పరిశీలన

ప్రజాశక్తి-యల్లనూరు

మండల పరిధిలోని వేములపల్లి, కూచివారిపల్లి గ్రామాల్లో అరటి, దానిమ్మ, చీనీ పంటలను రాష్ట్ర ఉద్యానవన సంచాలకులు దేవమునిరెడ్డి బుధవారం పరిశీలించారు. చీనీ, అరటి పంటల యజమాన్య పద్ధతులపై రైతులతో మాట్లాడి అవగాహన కల్పించారు. చీనీ పంటలో తెగుళ్ల నివారణకు అరటిలో సిగటోక ఆకు మచ్చ తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, ఉద్యాన అధికారి నెట్టికంఠయ్య హెచ్ఇఒ రామాంజినేయులు, విహెచ్ఎస్ మురళి, ప్రవీణ్, మస్తాన్, అయిషా రైతులు పాల్గొన్నారు.

ఇటుకలపల్లిలో పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-అనంతపురం

ఇటుకల పల్లి రెవెన్యూ గ్రామంలో వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలను బుధవారం నిర్వహించారు. రైతు అంకె బాల పెద్దన్న వేరుశనగ పొలంలో ప్రయోగాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది నిఖిత, రైతులు చిన్నకృష్ణ, రాజేంద్ర పాల్గొన్నారు.

అలంకరాయునిపేటలో అభివృద్ధి పనులు

హాజరైన ఎంపీ అంబికా, ఎమ్మెల్యేలు శ్రావణిశ్రీ, రాజు

ప్రజాశక్తి-శింగనమల

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు స్వగ్రామమైన మండలంలోని అలంకరాయుని పేట గ్రామంలో రూ. 92 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎంపి అంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ శంకుస్థాపన చేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, బస్సు షెల్టర్, వాటర్ ప్లాంట్, వాంటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు గ్రామానికి ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీలకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు

మాట్లాడుతూ అన్నగా, ఎమ్మెల్యేగా రాజు నా వెన్నంటి ఉండి అలంకరాయునిపేట గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు రాబట్టేందుకు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్సానాయుడు, సింగిల్‌విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ గుప్తా ఆదినారాయణ, మారుతినాయుడు, నాయీ బ్రాహ్మణుల రాష్ట్ర డైరెక్టర్ ఎం. ఆదినారాయణ, చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ జి.సత్యనారాయణ, మండల అధికారులు పాల్గొన్నారు.

శ్రీహరి మెడికల్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సుభాష్ రోడ్‌లో టవర్ క్లాక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహరి మెడికల్స్ స్టోర్స్‌ను బుధవారం డిఎంహెచ్ఓ డా. భ్రమరాంబదేవి లాంఛనంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు డిస్కౌంట్ ధరలో ఔషధాలు అందించడం శుభ పరిణామం అన్నారు. సంస్థ అధినేతలు అబ్బూరి వంశీ, కొల్లు శ్రావణ్ కుమార్‌రెడ్డి, మారోతు చంద్ర, పతకమూరి నాగభూషణంను అభినందించారు. సంస్థ ప్రతినిధి వంశీ మాట్లాడుతూ అనంతపురంలో ప్రజలకు ఔషధ సేవలు అందించేందుకు ముందుకొచ్చామన్నారు. 20 శాతం డిస్కౌంట్ రూపంలో ఔషధాలు అందిస్తున్నట్లు తెలిపారు. తమ స్టోర్‌లో ఔషధాలు, సర్జికల్ ఐటమ్స్, బేబీ కేర్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు మురళీకృష్ణ, దివ్యశ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామ్మోహన్, వైద్యులు హరిప్రసాద్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



మెడికల్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ

కల్తీ మద్యంపై వైసిపి ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం


డిసికి వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

కల్తీ మద్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసిపి యువజన, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మద్యం బాటిళ్లను కార్యాలయం ఎదుట పగులగొట్టి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చెశారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మట్లాడుతూ రాష్ట్రంలో నారా వారి కల్తీ మద్యం రాజ్యమేలు తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుంద న్నారు. ఏ పల్లెలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయన్నారు. అధికారుల ప్రోత్సాహంతో మద్యం దుకాణదారులు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసిపి హయాంలో వేలాది బెల్ట్ షాపులను తొలగించారన్నారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యకు వినతి పత్రం అందజేశారు.

ఆలయ కమిటీల్లో వీరశైవులకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి-అనంతపురం


మంత్రిని కలిసిన వీరశైవ లింగాయత్ ప్రజలు

రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల పాలక వర్గ కమిటీల్లో వీరశైవులకు ప్రాధాన్యత ఇవ్వాలని అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద కోరారు. ఉరవకొండ పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో శైవ క్షేత్రాల్లో పాలకమండలి అధ్యక్షులుగా వీరశైవ లింగాయతులను మాత్రమే నియమిస్తామని హామీ ఇచ్చారని, అయితే శ్రీశైలం, శ్రీకాళహస్తి పాలకమండలిలో వీరశైవులతో పాటు జంగమహేశ్వరులకు అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో అప్పటి ప్రభుత్వం వీరశైవ లింగాయత్, లింగ బలిజ కులాలను బిసి జాబితాలో చేర్చినా కేంద్రం ఒబిసి జాబితాలో చేర్చలేదన్నారు. కావున అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఆమోదం పొందేలా చూడాలని కోరారు. విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అత్యంత వెనుకబడిన వీర శైవ లింగాయత్, లింగ బలిజ సమాజాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అలాగే వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నాగన్నగౌడ్, వీరశైవ సమాజం డైరెక్టర్ గంగాధర్, సురేష్‌గౌడ్, జంగం లింగాయత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు జిఎస్‌టి ఫలాలు అందాలి

ఎంపీ అంబికా, ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-అనంతపురం


దుకాణంలో జిఎస్‌టి వివరాలు తెలుసుకుంటున్న ఎంపి, ఎమ్మెల్యే

పేద ప్రజలకు జిఎస్‌టి ఫలాలు అందాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. వారు బుధవారం శింగనమల మండలం నాయనపల్లి క్రాస్‌లో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహా ఆగ్రో ఏజెన్సీస్ షాపును సందర్శించారు. సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న జిఎస్‌టి ఫలాలపై అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు తెలియ జేయాలని దుకాణ యజమానులకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ పేరుతో ట్యాక్సుల భారాన్ని తగ్గించాం అని తెలపాల న్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి లబ్ధి చేరుతుందన్నారు. వారి వెంట స్థానిక అధికారులు, నాయకులు ఉన్నారు.

మందులపై జిఎస్‌టి తగ్గింపు : డిఎంహెచ్ఒ

వైద్య చికిత్స, మందులు, వైద్య పరికరాలు, అత్యవసర ప్రాణాధార మందులపై జిఎస్‌టి 12 శాతం ఉండగా పూర్తిగా తీసివేశారని డిఎం హెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి తెలిపారు. క్యాన్సర్, హెచ్ఐవి, టిబి, తదితర వ్యాధులకు ఉపయోగించే 33 ప్రాణాధార మందులపై పూర్తిగా జిఎస్‌టి తీసివేశార న్నారు. సాధారణ మందులపై 5 శాతానికి తగ్గించారన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది, వైద్యులు, సూపర్వైజరీ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి జిఎస్‌టి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్య రంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో డెమో నాగరాజు, ఎస్ఒ మహ్మద్ రఫీ, డాక్టర్ సురేంద్రరెడ్డి, డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం


ఉపాధ్యాయ బృందంతో విద్యార్థిని శకుంతల

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) పోటీలకు స్థానిక జూనియర్ కళాశాల, పిల్లలపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19 పోటీల్లో ఇంటర్ విద్యార్థిని శకుంతల 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ మూడు విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పిఇటి ఇబ్రహీం, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుబ్బరత్న తెలిపారు. శకుంతలను బుధశారం స్థానిక కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు సత్కరించారు. శకుంతల త్వరలో తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని వారు తెలిపారు. మండలంలోని తిప్పయ్యదొడ్డి గ్రామానికి చెందిన బాలరాజు, లింగమ్మ దంపతుల కూమార్తె శకుంతల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అర్చన, వెంకట్‌నారాయణ, రవికుమార్, తల్లిదండ్రులు, గ్రామసులు అభినందించారు. అలాగే అండర్-19 అథ్లెటిక్స్ పోటీల్లో పిల్లలపల్లి జడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి వి.పవిత్ర డిస్కస్ త్రోలో ప్రథమ స్థానం, వి.మానస, వి.అవంతి షాట్ పుట్‌లో తృతీయ స్థానం, 9వ తరగతి విద్యార్థి ఎం.ఫణిరాజ్ మూడు విభాగాల్లో(ట్రయాథ్లాన్) తృతీయ స్థానం సాధించారని హెచ్ఎం బసవరాజు, పిఇటి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.


విద్యార్థినితో పిల్లలపల్లి ఉపాధ్యాయ బృందం

డ్రాయింగ్ పోటీలో ఉష ప్రియ ప్రతిభ

అనంతపురంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో బుధవారం లింగ వివక్ష, పిసి పిఎన్‌డిటి చట్టంపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అందులో పిల్లలపల్లి జడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఉషప్రియ ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకుందనిహెచ్ఎం బసవరాజు, ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్ తెలిపారు. ఉషప్రియను, అందుకు సహకరించిన ఎంఇఒలు ఓబుళపతి, కృష్ణనాయక్, ఉపాధ్యాయ బృందాన్ని పలువురు అభినందించారు.

సింగేపల్లిలో భారీ చోరీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని సింగేపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఇంట్లో భారీ చోరీ జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాలు.. రైతు వన్నూరప్పకు అనారోగ్యంగా ఉండడంతో వైద్య చికిత్స కోసం గత సోమవారం భార్య, కూతురితో కలిసి బెంగళూరు వెళ్లారు. వన్నూరప్ప అల్లుడు రమేష్ సోమవారం నైట్ డ్యూటీకి వెళ్లాడు. మంగళవారం కూడా డ్యూటీ ఉన్నందున బుధవారం ఉదయం సింగేపల్లికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి తెరిచి ఉండడం, వస్తువులు చిందర వందరగా పడి గమనించి చోరీ జరిగినట్లు గుర్తించాడు. ఇంట్లో ఎవరూ లేని విషయం పసిగట్టిన దొంగలు మంగళవారం రాత్రి వన్నూరప్ప ఇంట్లోకి ప్రవేశించి సుమారు రూ. 50 లక్షల విలువ చేసే 30 తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. వన్నూరప్ప, ఆయన భార్య వస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని రమేష్, సర్పంచి కృష్ణ తెలిపారు. చోరీ విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ నబీరసూల్ పోలీసు జాగిలాలను పిలిపించి ఆధారాల కోసం పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్ఐ తెలిపారు. మండలంలో ఇంత భారీ చోరీ జరగడం ఇదే ప్రథమం అని పోలీసులు భావిస్తున్నారు.

సింగిల్‌విండో ఛైర్మన్‌పై దాడి.. పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-యాడికి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. కార్యాలయంలో వీఆర్వోలు సమావేశమైన గదిలో సింగిల్‌విండో ఛైర్మన్ చలమారెడ్డిపై లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన రైతు కేశవ్ దాడి చేశాడు. రైతు కేశవ్, రాజు మరో రైతుతో భూ వివాదంపై వాదులాడుకుంటున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన చలమారెడ్డి ఇక్కడ గొడవలు చేయకండి అని సూచించారు. ఈ క్రమంలో మాటామాటా పెరిగి కేశవ్ చలమారెడ్డిపై దాడికి దిగాడు. దీంతో చలమారెడ్డి కేశవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చీనీ తోటల సాగుపై అవగాహన

శింగనమల : గుంటూరుకు చెందిన ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ మునిరెడ్డి, సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డా. శ్రీనివాస్‌రెడ్డి 3 రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి చీని తోటలను పరిశీలించారు. మంగళవారం రాత్రి ఈస్ట్ నరసాపురం రైతు సేవా కేంద్రంలో చీని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ మునిరెడ్డి చీని రకాలు, సాగులో నూతన సాంకేతిక పద్ధతులు, డ్రిప్ ఫర్టిగేషన్ విధానం, నీటి యాజమాన్యం, మార్కెట్‌కు అనుకూలంగా పంటల సాగు, పంట కోత, కొమ్మల కత్తిరింపు, తెగుళ్ళ, వాటి నివారణ, వేరు వ్యవస్థ, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి ఉద్యానశాఖలో అమల వుతున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఎం.శైలజ, ఆర్ఎస్‌కె సిబ్బంది, ఎంపిఇఒలు చంద్రకళ, మునికుమార్, ఉమాదేవి, పవన్‌కుమార్, ఈస్ట్ నరసాపురం, శోధనపల్లి, మట్లగొంది గ్రామాల చీని రైతులు పాల్గొన్నారు.

అనంతపురం వాసికి బెస్ట్ విబిఎస్ టీచర్ అవార్డు

అనంతపురం సిటీ : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్ గద్దపాటి విజయరాజు ఆధ్వర్యంలో బెస్ట్ విబిఎస్ టీచర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో అనంతపురం నగరానికి చెందిన సురేష్ వరప్రసాద్ తెలంగాణ స్టేట్ మైనారిటీ కమిషన్ వైస్ ఛైర్మన్ శంకర్‌లూక నుంచి అవార్డు అందుకున్నారు. పాస్టర్ వరప్రసాద్ అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు గ్రామంలో బెతేస్థ కల్వరి చర్చి స్థాపించి వేసవి సెలవుల్లో తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవ చేసినందుకు ఎఐసిఎఫ్ వారు అవార్డు ప్రదానం చేశారు.

ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ పాలక మండలి ధర్మకర్త, సభ్యులు

బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయ నూతన పాలక మండలి బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ముందుగా దేవాదాయ శాఖ అధికారిణి రాణి ధర్మకర్తగా టి.శ్రీనాథ్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత ఆలయ కమిటీ మెంబర్లుగా పద్మావతి, హనుమేష్, నారాయణప్ప, రామాంజనమ్మ, తిప్పమ్మ, వాణి, హెచ్.లక్ష్మి, కురుబ రామాంజనేయులు, అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు మొత్తం 11 మంది చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వీరు ఈ పదవిలో మూడేళ్లు కొనసాగుతారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పరమేశ్వర్, సింగిల్‌విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, గొల్ల శాంతయ్య, కురుబ వన్నూరుస్వామి, టిడిపి నాయకులు కె.బసప్ప, అర్చకుల బృందం, అన్నదాన కమిటీ అధ్యక్షులు బోయ తిప్పేస్వామి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు


బెళుగుప్ప : రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని తహశీల్దార్ వి.అనిల్ కుమార్ హెచ్చరించారు. ఆయన బుధవారం మండలంలోని నరసాపురం గ్రామంలో 13, 15 రేషన్ షాపులను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. ఆయన వెంట వీఆర్వో రాజశేఖర్ ఉన్నారు.

విద్యార్థులకు మట్టి పరీక్షలపై అవగాహన

నార్పల : మండలంలోని బి.పప్పూరులోని ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో బుధవారం విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేకరణ, మట్టి విశ్లేషణపై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భూసార పరీక్ష కేంద్రం ఎడిఎ రోజా పుష్పలత విద్యార్థులకు మట్టి నమూనాలు సేకరించే విధానం, పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయోగశాలకు పంపే విధానం, తదితర అంశాలపై ప్రయోగాత్మకంగా చూపించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏవో చెన్నవీరస్వామి, భూసార పరీక్ష కేంద్రం సాంకేతిక వ్యవసాయ అధికారికృష్ణకుమారి, ఎఇఒ ప్రసాద్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రకారుడికి ఆకుల బాబు సన్మానం

నార్పల : నార్పల చిత్రకారుడు చిన్న కుళ్లాయప్పకు ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. 56 దేశాల నుంచి పలువురు కార్టునిస్టులు పోటీ పడగా భారతదేశం నుంచి చిన్న కుళ్లాయప్పకు అంతర్జాతీయ అవార్డు లభించింది. నార్పలకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యా తలు తెచ్చిన చిన్న కుళ్లాయప్పను బుధవారం టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్‌బాబు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలేహ, నాగభూషణ, ఇస్మాయిల్, ప్రదీప్, రామాంజి, రామకృష్ణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.


చిత్రకారుడు చిన్న కుళ్లాయప్పను సన్మానిస్తున్న ఆకుల బాబు

కనకదాసు విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక ఇస్తున్న కురుబ సంఘం నేతలు

నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. స్థానిక ప్రజావేదికలో బుధవారం ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలోని కంబదూరు రోడ్డు బైపాస్‌లో ఏర్పాటు చేసిన కనదాసు విగ్రహాన్ని నవంబర్ 8వ తేదీ కనకదాసు జయంతి రోజున ఆవిష్కరిస్తామని, హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర కురుబ సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. వారిలో కురుబ ఫెడరేషన్ డైరెక్టర్ నీలస్వామి, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు, నాగరాజు, కురుగోడు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అవార్డు గ్రహీత

శెట్టూరు మండలంలోని చిన్నంపల్లికి చెందిన ముళ్ల పృథ్వీరాజ్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును కలిశారు. పృథ్వీరాజ్ ఎన్ఎస్ఎస్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అవార్డు అందుకున్నారు. పృథ్వీరాజ్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

'అనంతలక్ష్మీ'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం



ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు

నగర శివారులోని అనంతలక్ష్మీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించగా, బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 400 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ డా. కుటాల శ్రీనివాసులు తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్ మేనేజర్లు రాత పరీక్ష, బృంద చర్చ, టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్ల ద్వారా విద్యార్థులకు నియామక ప్రక్రియ నిర్వహించారు. అందులో 175 మంది విద్యార్థులను శిక్షణ ఇంజనీర్లుగా ఎంపిక చేశారని, వారికి రూ. 3 లక్షల వార్షిక వేతనం చెల్లిస్తారని ప్రాంగణ నియామక, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఎం.సురేంద్రనాయుడు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఎం.అనంత రాముడు, వైస్ ఛైర్మన్ ఎం.రమేష్‌నాయుడు, ప్రిన్సిపల్ డా. కుటాల శ్రీనివాసులు, డా.ఎం.సురేంద్రనాయుడు, అధ్యాపకులు అభినందించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-యాడికి

మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఎఎం మొబైల్స్, ఫ్యాషన్స్ యాజమా న్యం వ్యాపార రంగంలోకి అడుగుడి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎఎం మొబైల్స్, ఎఎం ఫ్యాషన్స్ యజమానులు కట్టుబడి అజయ్, పర్లపాటి మహేంద్ర తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి, సేవా బ్లడ్ సెంటర్ తాడిపత్రి వారి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 55 మంది రక్తదానం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు వద్దన్నారు. రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. శిబిరంలో గురుస్వామి, ఫౌండేషన్ సభ్యులు బాలకృష్ణ, ధ్రువనారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, శంకరప్ప, టి.లక్ష్మీకాంతమ్మ, నరేష్ యాదవ్, బ్లడ్ సెంటర్ నిర్వాహకులు పేరి అశోక్‌కుమార్, పేరి విజయకుమార్ పాల్గొన్నారు.

సిజెఐపై దాడి చేసిన లాయర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్


నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ జెఎసి నాయకులు

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయ్‌పై దాడి చేసిన లాయర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవా లని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జెఎసి తాలుకా అధ్యక్షులు చెలిమప్ప, మండల అధ్యక్షుడు మధు, ఎంఆర్‌పిఎస్ నాయ కులు అనిల్, శ్రీరాములు, తిప్పేస్వామి, నాగార్జున, గంగాధర్ నిరసన తెలిపారు. సెక్యూలర్ ఇండియా ను హిందూభారత్‌గా మార్చాలనే ఉద్దేశంతోనే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. సనాతనధర్మం పేరుతో వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లాయర్ రాకేష్‌పై చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

యూరియా పంపిణీ

శింగనమల : మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో బుధవారం సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి రైతులకు యూరియా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రైతులకు మొత్తం 12 టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు. రైతులకు ఇంకా యూరియా అవసరమైతే స్టాక్ వచ్చిన తర్వాత రైతులకు పంపిణీ చేస్తామన్నారు. రైతులు కూడా అవసరం మేరకు పంటలకు యూరియా వాడాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందజేస్తున్నామని, వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి కూడా రద్దు చేశామన్నారు. ప్రస్తుతం ప్రజలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి నారాయణమ్మ, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రెయిన్ పరిశీలన

అనంతపురం : రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో చంద్రసాయి నగర్‌లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ పనులను బుధవారం టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. అలాగే మ్యాజిక్ డ్రెయిన్ వల్ల ఉపయోగాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపిడిఒ దివాకర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, ఎపిఒ నాంచారమ్మ, టిఎ బాలన్న, ఈవో విజయ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యప్రకాష్, టిడిపి నాయకులు రాగే మురళీమోహన్, షేక్షావలి, నాయుడు, నారాయణస్వామి, రమణ, డిసి బాబు, పూల నాగరాజు, వెంకటరాముడు, మండల శేఖర్, లక్ష్మీపతి, ప్రవీణ్‌గౌడ్ ఉన్నారు.

పంట పొలాల పరిశీలన

ఆత్మకూరు : మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన ఆముదం, వేరుశనగ పంట పొలాలను బుధవారం న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ కంపెనీ అగ్రి వాచ్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు. వారు పంట దిగుబడి, పెట్టుబడి, మార్కెట్ తదితర విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు ఉన్నారు.

ఎఫ్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ

అనంతపురం : నగరంలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో బుధవారం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-19(కబడ్డీ) విభాగంలో బాల, బాలికలకు, అండర్-17, అండర్-14(హ్యాండ్‌బాల్) విభాగంలో బాల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వనాథ్‌చౌదరి హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఆయా క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

యాడికి : ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతకు 'కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్' కోర్సులో 90 రోజుల ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎపిఎం చంద్రశేఖర్ తెలిపారు. అనంతపురంలోని టిటిడిసి ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 3వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. 19-26 ఏళ్ల వయసు కలిగిన, ఇంటర్మీడియట్ చదివిన యువత అర్హులన్నారు. ఉచిత వసతి, భోజనం, యూనిఫాం ఇస్తారని, కోర్సు పూర్తయిన తర్వాత ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. వివరాలకు 86394 39804, 96767 14163 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

12న వ్యకాసం ఆధ్వర్యంలో మహాసభ

పామిడి : స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో ఎపి వ్యకాసం మండల పూర్వ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో మహాసభ జరుగుతుందని వ్యకాసం సీనియర్ నాయకులు తెలిపారు. మండల కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ ఆ సభకు మండల వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో శివకుమార్, షాషు, హుసేనప్ప, జయరాముడు, కొండాపురం హరి, ముత్యాలు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైసిపి నేతలు

అనంతపురం : ఎస్ఈసి సభ్యునిగా నియమితులైన లింగాల శివశంకర్‌రెడ్డి బుధవారం వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, బి.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి తాడేపల్లిలోని నివాసంలో వైసిపి అధినేత జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆ పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయురాలికి సన్మానం

బ్రహ్మసముద్రం : మండలంలోని పైదొడ్డి గ్రామ పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని బుధవారం ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఉపాధ్యాయులు సాయిరాం, శ్రీరామప్ప, ఎస్ఎంసి ఛైర్మన్ నగేష్ లలిత, గ్రామస్తులు ఆమెను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతోఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయరాలు వరలక్ష్మి ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో సంతేకొండాపురం సర్పంచి మల్లెల వనిత మల్లికార్జున, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సంగప్ప, శ్రీరాములు, నాయుడు, రామాంజనేయులు, సరస్వతి, మేఘన, రేణుక టిడిపి నాయకులు శివయాదవ్, నాగప్ప, నరసయ్య గౌడ్, ఉమాపతి, వీరేష్, రెడ్డప్ప, నరసింహులు, అమరలింగారెడ్డి, నవీన్, అమరేష్ పాల్గొన్నారు.


కంకర క్రషర్ అక్రమాలను అరికట్టండి : గౌని

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలంలోని సాయిబాలాజీ క్రషర్‌లో అక్రమాలను అడ్డుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గౌని ప్రతాపరెడ్డి ఉన్నతాధికారులను కోరారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళ ఆ క్రషర్ నుంచి పెద్ద ఎత్తున కంకరను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఆ మండలంలోని ఓ టిడిపి ముఖ్య నాయ కుడి భాగస్వామ్యంతోనే అక్రమంగా క్వారీ, క్రషర్‌ను నడుపుతున్నట్లు ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ, పోలీసు, మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు తెలిసినా క్రషర్ యాజమాన్యం నుంచి మామూళ్లు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారే కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆ క్రషర్‌పై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పుట్లూరు సిఐకు అవార్డు

ప్రజాశక్తి-పుట్లూరు

పుట్లూరు సిఐ సత్యబాబుకు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ది మంత్' అవార్డు దక్కింది. దీంతో బుధవారం అనంతపురంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో సిఐ సత్యబాబు ఎస్పీ పి.జగదీష్ నుంచి 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ది మంత్' అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న సిఐను అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, పలువురు ఎస్ఐలు అభినందించారు.


ఎస్పీ నుంచి అవార్డు అందుకుంటున్న సిఐ సత్యబాబు